

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 21 ఫిబ్రవరి 2026 పేజీలు 8


# విద్యార్థులు క్రీడలలో రాణించాలి

## నగర మేయర్ బుర్రి చైతన్య, జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్





**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

విద్యార్థులు చదువు తో పాటు క్రీడలలో రాణించాలని నల్గొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ లు అన్నారు. శుక్రవారం మేకల అభినవ స్టేడియంలో శుక్రవారం రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని (టార్చ్) వెలిగించి మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం శాంతి, సామరస్యానికి చిహ్నంగా పావురాలను ఎగురవేసి, రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి వదిలినారు .ఈ సంద ర్భంగా నగర మేయర్ చైతన్య మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తున్నారని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలులో రాణించాలన్నారు. గ్రామీ ణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభ గుర్తించి వారిని వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం సీఎం కప్పు నిర్వహిస్తుందని క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరత్వాన్ని కలిగిస్తాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూరాష్ట్రస్థాయి జూనియర్ కోకో పోటీలు నిర్వహించడం 33 జిల్లాల క్రీడాకారులు కష్టపడి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ,గ్రామీణ స్థాయి నుంచి విద్యార్థులను గుర్తించి తోడ్పడదించడమే సి ఎం కప్ పోటీల ముఖ్య ఉద్దేశం అని అన్నారు.భవిష్యత్‌లో జాతీ య, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు ఇలాంటి పోటీల ద్వారానే తయారవుతారని, క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికలకు బాలురకు కోకో పోటీలను జిల్లాలో నిర్వహించడం గర్వంగా ఉందని జిల్లాలో క్రీడాకారులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి అక్బర్ అలీ, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఖలీల్, ప్రజాప్రతినిధులు, క్రీడా శాఖ అధికారులు, కోచ్‌లు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

### జిల్లాలో పర్యాటక రంగాన్ని

# అభివృద్ధి చేయాలి

## స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సహజ, ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత గల ప్రదేశాలను గుర్తించి సమగ్ర మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో టూరిజం పై నిర్వహించిన సమావేశంలో పర్యాటక ప్రాధాన్యత గల ప్రాంతాలుగా పచ్చల ఛాయా సోమేశ్వర ఆలయం, లతీఫ్ సాబ్ గుట్ట, కాపురాల గుట్టపై రోప్‌వే ఏర్పాటు, డిండి ప్రాజెక్ట్ వద్ద బోటింగ్ సదుపాయాల విస్తరణ, దేవరచర్ల శివాలయం, కాశిరాజుపల్లి ఏలేశ్వరం, ఏకేబీఆర్ అజిలా పురం జలపాతం, పాలెం లక్ష్మీనరసింహస్వామి ఆలయం, అలాగే నెల్లికల్లు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలను అభివృద్ధి చేసే విషయమై సమీక్షించారు.గుట్టల ప్రాంతాలలో రోప్‌వేలు, వ్యూ పాయింట్లు ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రత్యేక అనుభవం కలుగుతుందని, అటువంటి ప్రాజెక్టులకు సాంకేతిక సాధ్యత నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జలపాతాలు, అడవి ప్రాంతాలలో ఏకో టూరిజం అభివృద్ధి చేసి ప్రకృతి సంరక్షణకు భంగం కలగ కుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. (మిగతావార్త 2వ పేజీలో)

# వృత్తి ధర్మం.. మిన్నైన నిజాయితీ

## 108 సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసలు



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్ :** ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడటమే కాకుండా, బాధితుడి వద్ద ఉన్న లక్షన్నర నగదును తిరిగి ఇచ్చి తమ నిజాయితీని చాటుకున్నారు గుర్రంపోడు 108 సిబ్బంది. వారి సేవలను గుర్తించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం వారిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ నెల 9వ తేదీన గుర్రంపోడ్ మండలం జూనుతల స్టేజ్ వద్ద ఒక కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ప్రమాద సమాచారం అందిన వెంటనే గుర్రంపోడు 108 అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకుంది. ఈఎంటీ వెలుగు సత్యనారాయణ, పైలట్ మారేపల్లి వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడిన వ్యక్తికి అంబులెన్స్‌లోనే అత్యవసర ప్రథమ చికిత్స అందిస్తూ.. క్షేమంగా దేవరకొండ

# రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కలెక్టరేట్ మినీమీటింగ్ హాలు లో జిల్లాలో రోడ్డు భద్రతా పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... ఈ మధ్య కాలంలో జిల్లాలో జరిగిన ప్రమాదాలకు గల కారణాలు అడిగి తెలుసుకుని వాటిని గుర్తించి ఆ ప్రదేశాల్లో మళ్లీ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సాధించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రధాన రహదారులపై స్పీడ్ గన్స్ ఏర్పాటు చేసి, స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో మైనర్ బాలుర డ్రైవింగ్ ని కట్టడి చేసి డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేయాలని తెలిపారు. జిల్లాలో ఉన్న పాఠశాల బస్సులు అన్ని కండిషన్లు ఉన్నాయా లేవా అని చెక్ చేసిలేని వాటిని సీజ్‌చేయాలని సూచించారు.యాక్సిడెంట్ రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోరోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్నిశాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి వాటి పై తీసుకున్న చర్యలు ఏమిటని సం బం ధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి తగు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అతి



వేగంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు, స్పీడ్ గన్స్‌తో తనిఖీలు మద్యం సేవించి వాహనం నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని,హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి ఉల్లంఘనలకు జరిమానాలు విధించి , బ్లాక్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశామన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ,ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ అధికారి సరిత, అధికారులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆలేరు మండల నూతన కమిటీ ఎన్నిక



**ఆలేరు, మేజర్ న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు ఆలేరు మండల కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరపాక నాగరాజు యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు సంఫీ స్వామి,ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొట్ల శ్రీనివాస్,జిల్లా నాయకులు బైరపాక సురేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్యాక్రాంతమవుతున్న లీడ్ క్యాంపు భూములను ప్రభుత్వం తక్షణమే రక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయించిన రూ. 12,000 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఆలేరు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ముద్దెపాక కృష్ణ ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులు చంగిడి పీటర్ బాబుమండల ఉపాధ్యక్షులు కంది బాలరాజు,గ్యార లాజర్,కార్యనిర్వాహక అధ్యక్షుడు దత్తారపు నరేష్,ప్రధాన కార్యదర్శి కర్రె కుమార్,ఖజాంచీ బోగారం మురళి,కార్యదర్శి ముత్యాల సాయిలు,సహాయ కార్యదర్శి అల్వాల శాంతి కుమార్,అధికార ప్రతినిధి రామచెర్ల సిద్ధులు,నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సామాజిక న్యాయం సాధనకు కట్టుబడి పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు.

## ఉద్యమకారుల ఆకాంక్షల నెరవేర్చేందుకు సబ్ కమిటీ వేయడం పట్ల హర్షం



**వలిగొండ, మేజర్ న్యూస్:** ఉద్యమకారులచిరకాల ఆకాంక్ష నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఉద్యమకారులను గుర్తించేందుకు ఈ నెలలోనే సబ్ కమిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు. ఉద్యమకారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఉద్యమకారుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ఉద్యమకారుల తరపున ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## విజె సాయి కెమికల్ కంపెనీలో అగ్నిప్రమాదం
### ప్రమాదంలో కార్మికుడి మృతి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దోతి గూడెం గ్రామం సమీపంలోని విజెసాయి రసాయన కంపెనీలో అగ్ని ప్రమాదం జరిగి సీనియర్ కెమిస్ట్ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. డిఎస్పి మధుసూదన్ రెడ్డి ,కంపెనీ సిబ్బంది తెలిపినవివరాల ప్రకారం ట్రోలిన్ రసాయనశీ కలిగిన డ్రమ్ము నుండి ఎర్త్ వేయకుండా డిప్పింగ్ రాడ్ తో లెవెల్ చెక్ చేస్తున్న క్రమంలో రష్ కావడం చేత ఫైర్ జనరేట్ అయ్యి ఒక్కసారిగా డ్రం పేలింది. పక్కనున్న రసాయన డ్రమ్ముల మీద పడడంతో డ్రమ్ములు పేలి పెద్దగా మంటలు వ్యాపించి యూనిట్ మొత్తం అంటుకున్నాయి. ఆపరేటర్ సీనియర్ కెమిస్ట్ దార పవన్ (36) అక్కడికక్కడే మంటల్లో చిక్కుకొని మృతి చెందాడు. మృతుడు ఖమ్మంజిల్లా కూసుమంచి మండలం గట్టు సింగా రం గ్రామ వాసి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమా చారం అందించడంతో హుటాహుటిన వెంకటరమణ స్థలానికి చేరుకుని వారు మంటలను ఆర్పేశారు. కానీ కార్మికుని ప్రాణాలు మంటల్లో కలిసి పోయాయి. ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు. సమాచారం అందుకున్న ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి , డిప్యూటీ తహసిల్దారు నాగేశ్వరరావు ,సిఐ రాములు, ఎస్సై భాస్కర్ రెడ్డి ,ఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతుడి భార్య సౌజన్య కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కంపెనీ లో బైఠాయించి ఆందోళన చేశారు. మృతుడికి నర్సరీ కూతురు, కుమారుడు ఉన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు ఫార్మర్ ఐడి తప్పనిసరి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండలం కొండాయిగూడెం గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల లబ్ధి కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈ త్రివేణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాసుపుస్తకం ఆధార్ కార్డు లింక్ అయినా ఫోన్ నెంబర్ను తీసుకొచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలని అందువల్ల బీమా సబ్సిడీలు రుణాలుసి మరియు భవిష్యత్తు ప్రయోజనాలు ఉపయోగపడతాయన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి చెన్నారెడ్డి నాగిరెడ్డి కందుల వెంకట్ రెడ్డి నరసింహారావు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఇంకా రెండున్నర సంవత్సరాలు మీ ఆటలు సాగుతాయి: గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలవుతుంటే..తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యంతో రేవంత్ రెడ్డి అజెండాతో అనేక మున్సిపాలిటీలో దౌర్జన్యంగా మున్సిపల్ చైర్ పర్సన్ సీట్లను కైవసం చేసుకోవడం. అంతేకాకుండా కౌన్సిలర్లను డబ్బులకు కొనుగోలు చేయడం, లేదంటే బెదిరింపులకు పాల్పడం, లేదా వివిధ మార్గాలను ఎంచుకోవడం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో ఇష్టం వచ్చిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్యకర్తలు వాళ్ళ వాళ్ళ పార్టీల అభ్యర్థులను కష్టపడి గెలిపించుకుంటే వాళ్లకి అధికారం లేకుండా చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి ఒక సలహా ఇవ్వదలుచుకున్న ఇకనుంచి ఎన్నికలు పెట్టకుండా మీకు ఇష్టం వచ్చిన వారికి నామినేటెడ్ చేసుకొని ఈ రాజ్యాన్ని ఏలుకోండి. ఇంకా రెండున్నర సంవత్సరాలు మీ ఆటలు సాగుతాయి. వచ్చే ప్రభుత్వం మా కేసీఆర్ ప్రభుత్వమే అప్పుడు ప్రజాస్వామ్యం అంటే ఏంటో బి ఆర్ ఎస్ పార్టీ చూపిస్తాదన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## నాటి పోరాట వీరుల చరిత్ర నేటి యువతకు ఆదర్శం

**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** భూమి కోసం భుక్తి కోసం మానవాళి విముక్తి కోసం జరిగిననాటి తెలంగాణ సాయుధ పోరాటం లో పాల్గొన్న నాయకులజీవితం ఆదర్శనీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్ రెడ్డి ఏడవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడి గ్రామ రాజ్యాల ఏర్పాటుకు కారణమైన నా టీ పోరాటం చిరస్మరణీయమైందన్నారు. ఆ పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శం కావాలని వారు అనుసరించి మార్గం మరువలేనిదని వారన్నారు. నేడు పాలకుల అనుసరిస్తున్న దివాలా కోరు విధానాలపై పోరాటం కొనసాగించాలని అందుకు ప్రజలు సమాయత్తం కావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి కాలం వెళుతుంది తప్ప ప్రజా ఉపయోగకరమైన పనులు ఏమీ చేయలేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు మంగారెడ్డి, రవినాయక్, నంద్యాల కృపాకర్ రెడ్డి, నంద్యాల వేణుధర్రెడ్డి సిఐటియు నాయకులు తిరుపతి రామ్మూర్తి రామచంద్రు ఏఎస్ రావు పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలతో సమావేశం



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల ఎమ్మార్వో కార్యాలయంలో గరిడేపల్లి పాలకవీడు మండలాల ముస్లిం పెద్దలతో రంజాన్ సందర్భంగా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురగి సైదులు గరిడేపల్లి తాసిల్దార్ నేరేడుచర్ల ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు ఇట్టి సమావేశంలో మూడు మండలాల ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్‌ను కలిసిన కమిషనర్



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి చైర్మన్ నివేదిత లక్షాధి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా వారి నివాసాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి బోకే, శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సోమయ్య,కల్యాణి, సత్యారావు,శ్వేత,సోమగాని శేష రత్న ప్రసాద్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలమ్మ పండుగలో పాల్గొన్న మేయర్



నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: మండలంలోని చెరువు గట్టు రేగట్టె శివరాం రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఉప్పలమ్మ పండుగ కార్యక్రమం లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్సనల్ పిఏ మధుసూదన్ రెడ్డి, చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, సర్పంచ్ ఇల్లెందులకిట్టు, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లశంకర్, పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్ రావు, కౌన్సిలర్లు జక్కుల మల్లయ్య, మోదాల సైదులును మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం సన్మానం చేయటం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యరగాని రాధ నాగరాజు ,ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య,,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యరగాని భిక్షం ,వేణుగోపాల దేవాలయ మాజీ చైర్మన్ యరగాని గురవయ్య, ,పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్య, యూత్ అధ్యక్షులు బత్తిని వీరబాబు ,శివాలయ చైర్మన్ చిమట సైదులు,కనకదుర్గమ్మ చైర్మన్ బత్తిని వెంకన్న , వార్డు మెంబర్ గువ్వల ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి యరగాని గోపి ,సమన్వయ కర్త యరగాని మట్టపల్లి ,సోషల్ మీడియా అధ్యక్షులు తోట వీరబాబు,, రాగం నాగయ్య, గువ్వల నాగేంద్ర, మాడుగుల శేఖర్ ,యరగాని సతీష్ , కొండా వీరస్వామి, యరగాని ఉదయ్ పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్..

**చింతపల్లి, మేజర్ న్యూస్ః** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్. బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని నాగార్జునసాగర్ హైవే గోడకొండ్ల మాల్ మార్కెట్లో ఏర్పాటు చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్. బాలు నాయక్ . ఆవిష్కరించి ఘనంగా నివాళు లర్పించారు.తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన ప్రజాస్వామిక స్ఫూర్తి, చేసిన త్యాగం మరువలేనిదని ఎమ్మెల్యే తెలిపారు స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ తొలి తరం ఉద్యమకారుడు, గాంధే యవాది, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ సందర్భంగా వారి కృషిని ఎమ్మెల్యే స్మరించుకున్నారు. బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ చేసిన కృషిని ఆదర్శంగా చేసుకుని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. వాటిని కొనసాగిస్తూ, బీసీ వర్గాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయడమే వారికి మనమందించే ఘననివాళి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోడకొండ్ల సర్పంచ్ కాశగోని .వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు పున్న.కైలాస్, శ్రీశైలం దేవస్థానం బోర్డు నెంబర్ చిలువేరు. కాశీనాథ్, కొండ లక్ష్మణ్ బాపూజీ మనవరాలు శోభ,పద్మశాలి




సంగం జిల్లా అధ్యక్షుడు, పద్మశాలి సంఘం నాయకులు, కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు, మాల్ మార్కెట్ పద్మశాలి సంఘం సభ్యులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మాల్ మార్కెట్ వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు. వచ్చిన అతిథులకు పెద్దలకు కమిటీ సభ్యులు మేమెంటోళ్లు అందజేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. విగ్రహావిష్కరణ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు.. కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ కార్యక్రమం వచ్చిన అతిథులకు గ్రామ ప్రజలకు మాల్ మార్కెట్ కు చెందిన చందన లేడీస్ కార్నర్ .చెరకు. లక్ష్మి రమేష్ దంపతులు సుమారు 500 మంది కి భోజనాలు ఏర్పాటు చేశారు.

## వార్డు సభ్యురాలు సొంత ఖర్చులతో బోర్ వేయించడం హర్షణీయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** వార్డు సభ్యురాలు సొంత ఖర్చులతో బోర్ వేయించడం హర్షణీయం అని ఊకోండి సర్పంచ్ పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్ అన్నారు.మండలంలోని ఊకోండి గ్రామంలో 5 వ వార్డు సభ్యురాలు బోయపల్లి స్వాతి స్వామి గౌడ్ వార్డులో ఉన్న ప్రజలకు నీళ్ళ సమస్యను పరిష్కరించేందుకు ఇటీవల రూ.44 వేల రూపాయల సొంత ఖర్చులతో నూతన బోర్ ను వేయించడంతో ఫుల్ వాటర్ పడినది. అట్టి బోర్ కు శుక్రవారం మోటర్ ను బిగించి ఐదవ వార్డు సభ్యురాలు బోయపల్లి స్వాతి స్వామి గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో భాగంగా ఇచ్చిన హామీల్లో భాగంగా వార్డు సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు మరొకసారి ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కట్లకుంట్ల మల్లేష్. పంచాయతీ కార్యదర్శి జానకి రాములు,నాయకులు నిమ్మల జగాల్ , బోయపల్లి స్వామి గౌడ్, కటకుంట్ల మధునాథ్, బోయపల్లి అనిల్, కట్టకుంట్ల శ్రీశైలం, భార్గవ్, బోయపల్లి యాదయ్య, బొడ్డుపల్లి లింగయ్య,జాల లింగయ్య, నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

## ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** సీఎం సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు.శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ లో నాగార్జునసాగర్ నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన52మందిలబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన 14 లక్షల 71000 ల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి, ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకున్న పేదలు అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ నాయకులు,రమావత్ రవికుమార్ నాయక్,చల్ల కోటేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ జలీల్,కృష్ణ నాయక్,లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## 'గాలి జంగయ్య ఫంక్షన్ హాల్' ప్రారంభం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్ :** గుర్రంపోడ్ మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా నిర్మించిన గాలి జంగయ్య ఫంక్షన్ హాల్‌ను నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ తన తండ్రి జ్ఞాపకార్థం అత్యున్నత వసతులతో ఈ ఫంక్షన్ హాల్‌ను నిర్మించారు.ముందుగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గుర్రంపోడ్ మండల కేంద్రంలో పట్టణ స్థాయికి ఏమాత్రం తీసిపోని విధంగా, అన్ని రకాల అత్యాధునిక వసతులతో ఈ ఫంక్షన్ హాల్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. మండల ప్రజలు శుభకార్యాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా, స్థానికంగానే ఈ వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గాలి రవికుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## కార్పొరేటర్ యామ కవితా దయాకర్‌కు సన్మానం



**కట్టంగూర్, మేజర్ న్యూస్ః** ఇటీవల జరిగిన నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికల్లో 48 వ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందిన యామ కవితా దయాకర్ ను కట్టంగూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజు,బుచ్చాల వెంకన్న లు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కవితా దయాకర్ ను గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.

## నాల్గవరోజు కొనసాగిన శిక్షణ తరగతులు



**తుర్కపల్లి, మేజర్ న్యూస్ః**తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు నాల్గవ రోజు శిక్షణ కార్యక్రదమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఎంపీడీవో లెంకల గీతారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలను అభివృద్ధిపరిచి అనేక అంశాల గురించి నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామానికి వచ్చే నిధులతో చేయవలసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కు మార్ ,మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, ఎండి అల్తాఫ్ ,పవన్ కుమార్ ,గణేష్ ,జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లే మెటీరియల్ అంగన్వాడి సెంటర్‌కు అందజేత




**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని - నాల్గవ అంగన్వాడి సెంటర్ కు ప్రథమ ఎన్జీవో నుండి ప్రీస్కూల్ పిల్లలకు కావలసిన ప్లే మెటీరియల్ ని అంగన్వాడీ సెంటర్ కు అందజేశారు . ఈ ప్రీస్కూల్ మెటీరియల్ వలన పిల్లలకి శారీరక,భాషా వికాసం, మేధో వికాసం, సాంఘిక వికాసాలు అభివృద్ధి అభివృద్ధి చెందుతాయి ఈ మెటీరియల్ ని మాకు అందించిన పి అండ్ జి ప్రథం ఎన్జీవో కు మా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిస్కూల్ అభివృద్ధి కి కృషి చేస్తున్న పిఅండ్‌జి ప్రథం ఎన్జీవో సంస్థ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ సి డి పి ఓ ఆగ అస్ర అంజూమ్ మేడం , వార్డ్ మెంబర్స్ రాంబాబు, జాన్ బి , ప్రైమరీ స్కూల్ టీచర్ విజయ లక్ష్మి, సూపెర్వైసోర్ సరిత, పి అండ్ జి ప్రథం ఎన్జీవో నుండి అరుణ , అంగన్వాడీ టీచర్ లక్ష్మి, జీపీపరిధిలోని అంగన్వాడీ టీచర్స్.ప్రీస్కూల్‌పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్‌పర్సన్, చిలుకూరు. సుధా- బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి.శిరీష -నవీన్ దంపతులను 24 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మొల్లాల.కరుణ-అమృత రెడ్డి లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ తో కలిసి ఘనంగా సన్మానించారు.గత 11 ఏళ్లుగా 24వార్డులో కాంగ్రెస్ పార్టీబలోపేతానికి పాటుపడుతున్న మొల్లాల. కరుణ- అమృతారెడ్డి దంపతుల కృషి ని చైర్మన్, వైస్ చైర్మన్ లు అభినందించారు.పదవిలో ఉన్న లేకున్నా, నిరం తరం ప్రజలకు అందుబాటులోఉండి పనిచేసే ప్రజా సేవకులు మొల్లాల. కరుణ- అమృతరెడ్డి, దంపతులని కొనియాడారు.24 వార్డు అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చైర్పర్సన్, చిలుకూరి.సుధా-బాలకృష్ణ, వైస్‌చైర్ పర్సన్ గుడిపాటి శిరీష-నవీన్ లు తమ వంతు సహా య సహకారాలు అందించాలని మొల్లాల కరుణ-అమృత రెడ్డి దంపతులు కోరారు.ఈ కార్యక్రమం లో 24 వ వార్డు ముఖ్య నాయకులు గార్ల పాటి మట్టపల్లి, సాతునూరి వెంకటేశ్వర్లు,రేపాల శ్రీను మిట్టపల్లి శ్రీను కట్టెబోం యన మాధవి, గడగోజు శేఖర్ జయశ్రీ, పొదిల కృష్ణవేణి మాలి సునీత, తదితరులు పాల్గొన్నారు.అనంతరం కుర్మడ్ క్రాస్ రోడ్డు మార్కొండేయ కాలనీ నిర్వహించిన గణపతి శివ పార్వతుల ఆంజనేయ స్వామి నవగ్రహ దేవాలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు.

# యాదాద్రిలో వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

## స్వామివారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనం

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రధాన ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగానిర్వహించబ డుచున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం మూడవరోజు స్వామి వారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనం తిరువీధులలో ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈవేడుకలను శ్రీపాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా ప్రధాన అర్చకులు, ఉపప్రధాన అర్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందం, పారాయనీకులు వైభవంగా నిర్వహించినారు. వేడుకలలో కార్యనిర్వా హణాధికారి జె.భవాని శంకర్, (ఐఏఎస్) ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహ మూర్తి, ఉపకార్య నిర్వహణ అధికారి, సహాయ కార్య నిర్వా హణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

**మత్స్యావతార అలంకార విశిష్టత :**

శ్రీమన్నారాయణుని యొక్క విభవ అవతారములలో అత్యంత ప్రసిద్ధి చెందినది మత్స్యావతారము. ఈ అవతారము స్వామి యొక్క భక్త రక్షణ తత్పరతను, సృష్టి



కార్యానికి ఆటంకం కలిగించే దానవుల సంహారము బ్రహ్మాది దేవతలకు సృష్టిని నిర్వహించుటకు వేదములను అనుగ్రహించుట మొదలగు ఎన్నో విశేషములను తెలియజేయుచున్నది. ఈ లోకములన్నీ తన సంతానం కనుక వారిని కూడా తన చల్లని చూపులతో సంరక్షించు తత్త్వం ఈ మత్స్యావతారములోని విశిష్టత. శుక్రవారం సాయంత్రం శేష వాహనంపై మాడవీధుల్లో ఊరేగుతూ స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.

## మీసేవా ఆపరేటర్లను యథావిధిగా కొనసాగించాలి



**ఆలేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న మీ సేవ ఆపరేటర్లను యథావిధిగా కొనసాగించాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తూ,ప్రజలకు వేగవంతమైన సేవలు అందిస్తూ కార్యాలయాలకు వెన్నెముకలా నిలిచిన మీసేవ ఆపరేటర్ల సేవలను ప్రభుత్వం గుర్తించాలని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు ఆదాయ,కుల,నివాస ధృవ పత్రాలు తదితర సేవలను అందించడంలో మీసేవ ఆపరేటర్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి,మీ సేవ ఆపరేటర్లను తొలగించకుండా యథాతథంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఈ సమస్యకు సానుకూల పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న మీసేవ ఆపరేటర్లకు గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ,వారి హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు.

## బెల్లయ్య నాయక్‌కు రాజ్యసభ సీటు కేటాయించాలి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** తేజావత్ బెల్లయ్య నాయక్ కు ఎంపీ సీటు ఇచ్చి రాజ్యసభ అవకాశం కల్పించాలని లంబాడిహక్కుల పోరాటసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గిరిజనుల కోసం సుదీర్ఘంగా 30 ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్న వారికి ఎంపీ సీటు కేటాయించాలని అన్నారు. 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం రాజి లేని ఉద్యమాలు చేశారని అన్నారు. గతంలో బయ్యారం ఉక్కు కోసం పాదయాత్ర చేసిన సంఘటనలను వాళ్లు గుర్తు చేశారు. 2023లో కాంగ్రెస్ పార్టీ బలహీనమైన పరిస్థితుల్లో ఉన్న సమయంలో తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలో రావడం కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణలో ప్రారంభించిన భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో కలసి బెల్లయ్యనాయక్ జోడో యాత్రలో కాశ్మీర్‌వరకు పాల్గొన్నాడుఅని అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రైకార్ చైర్మన్ గా నియమించడంతో తెలంగాణ గిరిజనుల అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మగ్త నాయక్, భూక్య వెంకటేష్ నాయక్, అశోక్ నాయక్, సురేష్ నాయక్, అంగొతు శ్రీకాంత్ నాయక్, భావిక్ నాయక్, హార్దిక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాణిస్తున్న కల్లూరు కబడ్డీ జట్టు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః** నేరేడుచర్ల మండలం, కల్లూరు గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారులు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎక్కడ పోటీలు నిర్వహించిన మొదటి స్థానం సంపాదిస్తున్నారు, వీరికి సరైన ప్రోత్సాహం అందితే రాష్ట్ర స్థాయిలో అద్భుతంగా రాణించగలరు, గ్రామం నుండి ఎటువంటి ప్రోత్సాహం లేకపోవడం వీరికి పెద్ద సమస్యగా మారింది, కల్లూరు గ్రామం నుండి జాతీయ స్థాయిలో కూడా ఆడిన క్రీడాకారులు ఉన్నారు, గ్రామస్తుల సహకారం ఉంటే ఇంకా ఉత్సాహంగారాణిస్తామని గ్రామానికి మంచిపేరు తీసుకొస్తామని క్రీడాకారులు అంటున్నారు, ఎన్ని పోటీల్లో మొదటి బహుమతి వచ్చిన అభినందించేవారే లేరని మాకు మా గ్రామ పెద్దల సహకారం కావాలని కోరుకుంటున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**మోత్కూర్,మేజర్ న్యూస్:**అనారోగ్యం తో బాధపడుతూ హైద్రాబాద్ రెనోవ ప్రైవేట్ ఆస్పత్రిలో సర్జరీ చికిత్స పొందిన పనకబండ గ్రామానికి చెందిన మారుపాక మమత కు కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి చొరవతో సీఎంఆర్ఎఫ్ క్రింద మంజూరైన 12 వేల ఆర్థిక సహాయము చెక్కును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య అందచేశారు. ఆర్థిక సహాయం కోసం బీజేపీ మండల ఉపాధ్యక్షుడు, ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం ను కలువగా కడియం రామచంద్రయ్య దృష్టికి తీసుకెళ్లగా, హాస్పిటల్ బిల్లులు సేకరించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పేషెంట్ ద్వారా దరఖాస్తు ఇచ్చినట్లు, వెంటనే స్పందించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో వారికి 12000 చెక్కు మంజూరైనట్లు ఉపసర్పంచ్ తెలిపారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్‌కు ఘనంగా సన్మానం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైనటువంటి తన్నీరు మల్లికార్జున రావును గోవిందపురం 8వ వార్డు కౌన్సిలర్ కోల ఉదయభాను, మాజీ కౌన్సిలర్ సౌజన్య ధనుంజయ, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు గొట్టేముక్కుల రాములు, 8వ వార్డు బూత్ కన్వీనర్ పాశం కోటమ్మ, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బూత్ సభ్యులు పాలడుగు వెంకటేశ్వర్లు,దాసరి రాములు, పాలడుగు కోటయ్య, పాలపాటి నరేష్, దాసరి పున్నయ్య, గొర్రె వీంబాబు,బాలబోయిన వినోద్,ఉండేటిరాజా ఘనంగా సన్మానించడం జరిగింది.

## అంగన్ వాడి కేంద్రంలో అన్నప్రాసన



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండాపురం అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. టీచర్ సువర్ణ పిల్లల గురించి అంగన్ వాడి కేంద్రమునకు ఒక ఫ్యాను కావాలని ముఖ్యఅతిథిగా వచ్చిన కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ దృష్టికి తీసకెళ్లగా ఫ్యాన్ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొండాపురం వాసులు బీసు రవి, నీల వెంకటేశం, మన్నె మల్లయ్య, బీసు ప్రశాంత్, మన్నె రామచంద్రయ్య,మన్నె నవీన్, మన్నె బాలకృష్ణ, బీసు చందు, వెంకటేశం పాల్గొన్నారు.

## అబ్దుల్లా,లక్ష్మణ్‌లకు ఘన సన్మానం



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:**మిర్యాలగూడ పట్టణానికి చెందిన స్వర్ణకారసంఘం మాజీ అధ్యక్షులు, సీనియర్ నేతలు, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి గెలుపొందిన 27వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్, గొట్టిముక్కల.ఝాన్సీ–లక్ష్మణ్,36వార్డుకౌన్సిలర్,షేక్.ఆరిఫా–అబ్దుల్లా ను శాలువాలుకప్పి పూలమాల లు వేసిఘనంగా సన్మానించి బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వర్ణకార సంఘం నుంచి ఇద్దరు సభ్యులు కౌన్సిలర్లు గా విజయం సాధించి సంఘానికి వన్నె తెచ్చారని పేర్కొన్నారు. వార్డు ప్రజలకుఅందుబాటులో ఉంటూ అందరి అభినందన లను పొందాలనిఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు గుంటోజు మధు, ప్రధాన కార్యదర్శి చిలుకూరి అశోక్, కోశాధికారి బ్రహ్మాచారి, చల్లటి నరసింహ చారి, పరిపూర్ణాచారి, జిల్లపల్లి సంతోష్, షేక్ జిలాని, సైదాచారి, కిరణ్, మస్తాన్ పెద్ద మధు, ఎస్.కే. భాష, పాల్గొన్నారు.

## ఈ నెల 23 నుంచి రెండవ విడత శిక్షణ



**మునుగోడు,మేజర్ న్యూస్:**మునుగోడు మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఈ నెల 23 నుంచి 27 వరకు 5 రోజుల పాటు రెండవ విడత ఓరియంటేషన్ శిక్షణ ఉంటుందని మునుగోడు ఎంపీడీవో గంగుల యుగంధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. పంచాయతీ రాజ్ చట్టం, 2018 పై అవగాహన కల్పించుటకు ఓరియెంటేషన్ శిక్షణా కార్యక్రమం శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లతో నిర్వహించబడుననీ పేర్కొన్నారు. శిక్షణ ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రైతు వేదిక,మునుగోడు నందు ఉంటుందన్నారు.కిష్టాపూర్ ,కొంపల్లి,కొరటికల్ ,కోతులారం,మునుగోడు, పలివెల, పులిపలుపుల, రత్తిపల్లి , రావి గూడెం ,సింగారం,సోలిపురం,ఊకోండి,ఎలగలగూడెం గ్రామాల వార్డు సభ్యులు ఐదు రోజుల పాటు తప్పనిసరిగా హాజరుకావలెనని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొను వార్డు సభ్యులకు భోజన వసతి ఏర్పాటు చేయబడింది అని, అందరు వార్డు సభ్యులు విధిగా హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

# ప్రపంచ శాంతి కోసం ఈ 22న చెన్నైలో భారీ బహిరంగ సభ

## సామాజిక ఉద్యమ నేత బత్తుల వెంకన్న పిలుపు

**సూర్యాపేట , మేజర్ న్యూస్:** ప్రపంచ శాంతి దూత,ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ నాయకత్వంలో ఈనెల 22న చెన్నైలో జరగబోయే భారీ బహిరంగను జయప్రదం చేయాలని సామాజిక ఉద్యమ నేత బత్తుల వెంకన్న పిలుపు నిచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య సోదరభావం పెరిగి ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరుకునేందుకు ఈ భారీ బహిరంగ సభని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు 200 దేశాల ప్రతినిధుల సహకారంతో నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకి దేశ నలుమూలల నుండి జనం తరలి రావాలని కోరారు.ప్రస్తుత సమాజంలో ప్రపంచ దేశాల మధ్య ఆదిపత్యం కోసం,వనరుల దోపిడీ కోసం నిత్యం ఏదో ఓ కారణాన్ని చూపుతూ యుద్ధం కొనసాగుంచే ప్రక్రియను కొన్ని దేశాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఇరాన్,ఇరాక్,ఆఫ్ఘనిస్తాన్,గాజా తదితర దేశాలలో యుద్ధం కొనసాగినప్పటికీ అగ్ర రాజ్యాలైన అమెరికా,రష్యా,చైనా,బ్రిటన్ తదితర దేశాలు మిన్నకుండడం సరికాదన్నారు.ఆ దేశాలే తమ ఆధిపత్యం కోసం అభివృద్ధికి దూరంగా ఉన్న దేశాల మధ్య ఏదో ఒక గొడవలు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. దీనివల్ల పరస్పర దేశాల మధ్య సోదర భావం తగ్గిపోయి,ఒక దేశంపై మరొక దేశం ఆధిపత్యం చెలాయించాలనే ధోరణి పెరిగి యుద్ధాలకు దారి తీస్తుందన్నారు. దీనితో ఎంతోమంది సామాన్యులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థ పూర్తిగా తెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కేఏ పాల్




సహృదయంతో ప్రపంచ దేశాల మధ్య నెలకొంటున్న యుద్ధ వాతావరణాన్ని నివారించాలనే పట్టుదలతో ప్రపంచ దేశాల ప్రతినిధులతో మాట్లాడి,ప్రపంచ శాంతిని నెలకొల్పేలా ప్రయత్నం చేస్తున్నారని వివరించారు.ఈ ప్రపంచ శాంతిని నెలకొల్పడంలో భారతదేశం ఎల్లప్పుడు ముందుంటుందని కేఏ పాల్ పలు సందర్భాల్లో వెల్లడించినట్లు స్పష్టం చేశారు.అందుకోసం ఈనెల 22న చెన్నై నగరంలోని వైఎంసిఏ నందనవనంలో తలపెట్టబోయే భారీ బహిరంగ సభకి ప్రపంచ నలుమూలల నుండి లక్షలాది మంది రానున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మన తెలంగాణ రాష్ట్రం నుండి కూడా ప్రజలు పెద్ద ఎత్తున చెన్నైకి బయలుదేరి ప్రపంచ శాంతిలో తెలంగాణ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో సామాజిక ఉద్యమ కారులు నారాయణ,లింగయ్య, నిఖిల్, రమేష్,నాగేశ్వర రావు, అఖిల్, ఉపేందర్,మల్లయ్య,బిక్షం, సైదులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ బ్రోచర్ ఆవిష్కరణ



**ఆలేరు,మేజర్ న్యూస్:** ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యాసంవత్సరానికి ప్రవేశాల కోసం దోస్త్ కమిటీ రూపొందించిన అడ్మిషన్ బ్రోచర్‌ను కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు జనగాం ఉపేందర్ రెడ్డి శుక్రవారం నాడు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాల పెంపు కోసం ప్రధానాచార్యులు మరియు అధ్యాపక బృందం కృషి చేస్తున్నారని అభినందించారు.స్థానిక విద్యార్థులు,తల్లిదండ్రులు ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలనే మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని కోరారు.ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారామ్,దోస్త్ కమిటీ కన్వీనర్ నందకుమార్,ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రణబోతు అంజిరెడ్డి ప్రథమ వర్ధంతి



**చిలుకూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జర్రిపోతుల గూడెం గ్రామంలో శుక్రవారం కామ్రేడ్ రణబోతు అంజిరెడ్డి ప్రథమ వర్ధంతిని సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు అందరూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, అంజిరెడ్డి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యదర్శి కాంపాటి వెంకటయ్య, సర్పంచ్ లలిత రమేష్, ఉప సర్పంచ్ దుర్గ నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రె మిడాల రాజు, మాజీ సర్పంచ్ జయసుధ రాజు, బి ర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అనంత వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు రణబోతు పిచ్చిరెడ్డి, డేటు సోమాచారి, దివంగత కామ్రేడ్ అంజన్న సతీమణి రణబోతు రమణ, పార్టీ సీనియర్ కార్యకర్తలు, ఏఐవైఎఫ్,భగత్ సింగ్ యూత్ సభ్యులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట ప్రాథమిక వైద్యశాలని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో ప్రాథమిక వైద్యశాల ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆసుపత్రి లో డాక్టర్ , మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా లేదా అని రిజిస్టర్ చెక్ చేసారు.శుక్రవారం రోజు ఓపి కి ఎంత మంది వచ్చారు. వీరు ఏ సమస్య తో వచ్చారు. అని అడిగి తెలుసుకున్నారు, ఎక్కువగా రోగులు ఇబ్బందులతో వస్తున్నారు అని అడిగారు. మెడిసిన్స్ అన్ని సరిపోను అందుబాటులో ఉన్నాయ అని అడిగారు .గత నెలలో ఈ ఆసుపత్రి లో ఎన్ని డెలివరీలు జరిగాయి, అందులో నార్మల్ డెలివరీ ఎన్ని అయ్యాయి అడిగి తెలుసుకున్నారు. ఈ ఆసుపత్రిలో ఇటీవల నార్మల్ డెలివరీ జరిగిన గర్భిణి స్త్రీ కి ఫోన్ చేసి పుట్టిన బిడ్డ ఆరోగ్యం ఎలా ఉంది . ఎంత బరువు లో పుట్టరు. ఆసుపత్రి లో డాక్టర్, సిబ్బంది ఎలా రిసీవ్ చేసుకున్నారని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రి లో మంచి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కూడా లేవని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, మెడికల్ సిబ్బంది, ఆయాలు ఉన్నారు.

## పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల బహుకరణ



**నేరేడుచర్ల మేజర్ న్యూస్:** పిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలకు విశ్రాంత హిందీభాషోపాధ్యాయులు మాడభూషిని నరసింహాచార్యులు,వారి సతీమణి, కీ.శే.మాడభూషని ఆండాళమ్మజ్ఞాపకార్థం పాఠశాలకు రూ.10,000 లు వెచ్చించి సీలింగ్ ఫ్యాన్లు బహుకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల మెరుగైన విద్య,క్రమశిక్షణలకై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు, పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, సహోపాధ్యాయులు ఎన్ నరసింహారావు,కురువెల్ల శ్రీనివాసరావు తనకు శిష్యులని గుర్తుచేసుకున్నారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ తమ ప్రియతమ గురువర్యులు పట్ల గౌరవాభిమానాలు ఎన్నటికీ తరగనివని వారు తమకు ఆదర్శమని కొనియాడారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** శ్రీ సంతోషి మాత అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాధి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఇటీవల సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకార చేసిన సందర్భంగా దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ తో కలిసి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన మహా హారతి, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల్లో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. శ్రీ సంతోషిమాత దేవాలయ అభివృద్ధి కొరకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఘనంగా సన్మానించింది. అంతకుముందు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవాధ్యక్షులు నూక వెంకటేశంగుప్త అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకా శరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు సోమ శ్రీశైలం, తాళ్ల పల్లి రామయ్య కమిటీ సభ్యులు దేవరశెట్టి సోమయ్య,గోపారపు రాజు, బ్రాహ్మణపల్లి బాలచంద్రుడు, బజ్జూరి శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీకాంత్, కక్కిరేణి పద్మ, తెడ్ల పల్లవి, శివ ప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, గుండా వెంకన్న దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రత్యేక పూజలు..**

శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,48 వ వార్డ్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్, రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, నూతన మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.

## వార్డు సభ్యులకు శిక్షణ సర్టిఫికెట్ల అందజేత



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు నిర్వహించిన మొదటి విడత శిక్షణ కార్యక్రమం శుక్రవారం రోజుతో విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలో ఎంపీడీవో ఎస్.పి. జయలక్ష్మి, ఎంపీఓ కోటేశ్, ట్రైనర్ యూసఫ్ పాల్గొని సభ్యులకు విధులను వివరించారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని, వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులను అధికారులు అభినందించారు.

# నేటి నుండే హజ్రత్ అబ్బాస్ దర్గా ఉరుసు ఉత్సవాలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** మత సామ్రాస్యానికి ప్రతీక హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు అని దర్గా ముత్తావలి .మహమ్మద్ చాంద్ పాషా అన్నారు. ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామని ,ఈ దర్గా మని మాణి మాహిత్యం కలదని, ప్రతి సంవత్సరం వేలాది మంది వస్తుంటారని ఆయన అన్నారు. నల్గొండ జిల్లాతో పాటు నాగర్ కర్నూల్ ,రంగారెడ్డి, హైదరాబాద్ తో పాటు ఆంధ్ర మాచర్ల గుంటూరు నుండి భక్తులు దండోపతండాలుగా వస్తారని ఆయన అన్నారు. ఇట్టి ఉర్సు ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహిస్తామని ఆయన అన్నారు. 21 వ తేదీ 22వ తేదీ 23వ తేదీ మూడు రోజులు భక్తుల జన సందోహం . స్వర్గీయ లతీఫ్ షాప్ ఇంటి నుండి ఒంట పై ఊరేగించకుంటూ గంధం దర్గా వద్దకు తీసుకెళుతున్నట్లు ముత్తావలి . మహమ్మద్ చాంద్ పాషా తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే . బాలు నాయక్ తోపాటు తోపాటు పలువురు ప్రముఖులను ఉత్సవాలకు ఆహ్వానించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 57వ ఉర్సు సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. పైన శివాలయం ,కింద దర్గా ఇక్కడ ప్రత్యేకత. 22వ తేదీ ఆదివారం 41 వ అన్నదానం భక్త బృందం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కొండపైన ఓం శ్రీగిరి మక్క మహేశ్వర స్వామి 23వ వార్షికోత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 22వ తేదీ ఆదివారం ఉదయం శ్రీ మక్కా మహేశ్వర స్వామికి కళ్యాణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా హోమ కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. శ్రీ మక్కా మహేశ్వర స్వామి దేవాలయానికి వచ్చిన భక్తులు దర్శనం అనంతరము దర్గాకు వెళ్లి వస్తారని వారు తెలిపారు.. దర్గా కమిటీ చైర్మన్ కె.వి .రమేష్ రాజు ,దర్గా కమిటీ సభ్యులు ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు. దర్గా కమిటీ చైర్మన్ కె.వి రమేష్ రాజు, , ఎండి జానీ మియా ,, తాల్ల కృష్ణ , జెల్ల .అబ్బయ్య, సిహెచ్.. కృష్ణ , యూసఫ్ పాషా, , కే. రామదాసు, ఆర్గనైజర్ సయ్యద్ పాష తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**తిరుమలగిరి (సాగర్), మేజర్ న్యూస్ :** మండలంలోని నాయకుని తండాలో ఎమ్మెల్యే కుందూరు జయవీర్ ఆదేశానుసారంగా ఎంజీఎన్ ఆర్జీఎస్ నిధులతో, 10లక్షల వ్యయంతో, సి.సి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మేరావత్ పూల బిచ్యాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రత్యేక నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మోతి లాల్, గ్రామ నాయకులు నాగేందర్ నాయక్, బిచ్యా నాయక్, కొండ నాయక్, స్వామి నాయక్, పెదమున్యా, ముని నాయక్, బాలచందర్, బాలు నాయక్, మోత్యా నాయక్,తులస్య నాయక్, బాల చందర్, రవి నాయక్, మధు నాయక్,హతిరాం, ఉన్నారు.

## పదవ తరగతి అంతర్గత మూల్యాంకనంపై పరిశీలన



**చిలుకూరు,మేజర్ న్యూస్ :**సూర్యాపేట జిల్లాలోని చిలుకూరు మండలం పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు బేతవోలు, జెర్రిపోతుల గూడెం, ఆచార్యుల గూడెం తదితర పాఠశాలలో పదవ తరగతి అంతర్గత మూల్యాంకన ప్రక్రియను పరిశీలన బృందాలు సందర్శించి సమీక్షించాయి.పదవ తరగతి విద్యార్థుల మూల్యాంకనంలో వంద మార్కులలో సంగ్రహణాత్మక మూల్యాంకనానికి 80 మార్కులు కేటాయించగా, నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా విద్యార్థుల ప్రతిస్పందనలు, రాతపనులు, ప్రాజెక్టు పనులు, లఘు పరీక్షలకు వరుసగా ఐదు మార్కుల చొప్పున మొత్తం 20 మార్కులు కేటాయించిన విధానాన్ని బృందం పరిశీలించింది.ఈ పరిశీలన బృందంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పోదిల సైదయ్య, సబ్జెక్టు ఉపాధ్యాయులు గుండు ఆది నారాయణ, వై రవి కుమార్, పబ్బతి ఉపేందర్, పుట్టపాక నరసింహారావు, వి రామ నర్సింహారావు, కె వెంకన్న తదితరులు సభ్యులుగా వ్యవహరించారు. వివిధ పాఠశాలల సందర్శనలో భాగంగా మండల విద్యాధికారి మాగి గురవయ్య, ప్రధానోపాధ్యాయులు జనపనేని రామారావు తదితరులు పాల్గొన్నారు. పరిశీలనలో భాగంగా రికార్డులు, విద్యార్థుల పనితీరు, మూల్యాంకన విధాన అమలు తదితర అంశాలను బృందం సమీక్షించి పాఠశాలలకు అవసరమైన సూచనలు అందించినట్లు అధికారులు తెలిపారు.

## ఘనంగా సామాజిక న్యాయ దినోత్సవం



**చిట్యాల, మేజర్ న్యూస్:**చిట్యాల పట్టణంలోని లాయోల టెక్నో స్కూల్ నందు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన “మాక్ కోర్ట్” ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాలలో తాత్కాలిక కోర్టు వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేసి, న్యాయస్థాన ప్రక్రియలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు న్యాయమూర్తులు, లాయర్లుగా వేషధారణ చేసి, కోర్టులో ఒక కేసుకు సంబంధించి వాద ప్రతివాదనలు ఎలా జరుగుతాయి, న్యాయమూర్తులు తీర్పును ఎలా వెలువరిస్తారు అనే అంశాలను అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థుల నటన, ఆయా పాత్రల్లో వారి అభినయం అతిథులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, కౌన్సిలర్ సత్యనారాయణ, స్థానిక ఎస్.ఐ. రవి కుమార్ హాజరయ్యారు. పాఠశాల ఛైర్మన్ ఎం.ఎఫ్. సుందర్ రాజు, ప్రిన్సిపాల్ ఎండి. జమీరుద్దీన్, డైరెక్టర్లు తీగల కిరణ్ కుమార్, మోర్తాల వెంకన్న, బెల్లం శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, జానకి, లక్ష్మి, ఉష, సలీమాతో పాటు విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



చివ్వేంల,మేజర్ న్యూస్: మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో ఇటీవల రెండు కాళ్లకు గాయాలు కావడంతో అనారోగ్యంతో బాధపడుతున్న తోటి స్నేహితుడు నకెరికంటి సతిష్ కుటుంబానికి భార్య ఇద్దరు పిల్లలకు శుక్రవారం 2006,07 పూర్వ విద్యార్థులు హాజరై ఆర్థికసాయం అందజేశారు. రూ,, 45,600 రూపాయలు అందించారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ ఆర్థిక సహాయం అడిగిన వెంటనే ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా సహకరించడం అభినందనీయమని అని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్లెబొయిన వీరస్వామి,బొల్లికొండ సతీష్, నకరికంటి అశోక్, బొల్లికొండ గోపి ,కొప్పు నాగరాజు,బొల్లికొండ సురేందర్,కొల్లూరి నరేష్,గోనెల నాగరాజు, మహిపాల్ రెడ్డి,లింగారెడ్డి, నాగార్జున,సుధీర్,సైదిరెడ్డి,మహేష్,వెంకటేష్ పాల్గొన్నారు.

## వెంకన్న వైస్ చైర్మన్ కావడం ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణం



**మోత్కూర్,మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా పల్లెర్ల వెంకన్న ఎన్నిక కావడం ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణం అని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్ళపల్లి సోమయ్య అన్నారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పల్లెర్ల వెంకన్న గుప్తా ను మోత్కూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మొగుళ్లపల్లి సోమయ్య మాట్లాడుతూ వెంకన్న పేదరికంలో పుట్టి పెరిగి ఎన్నో కష్టాలను అనుభవించి, ఎన్నో సమాజ సేవా కార్యక్రమాల ద్వారా ఈ స్థాయికి వచ్చి, ఒకటో వార్డు కౌన్సిలర్ గా ఘన విజయం సాధించి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని స్వీకరించడంగర్వకారణమని, అభినందనీయమన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన వెంకన్న ఇంకా ముందు ముందు ఎన్నో ఉన్నత పదవులు అధిష్టించాలని హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు సభ్యులు వెంకన్నకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ వర్తక సంఘం అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సోమ సంతోష్ కుమార్, ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు గుండా రాములు, పట్టణ కోశాధికారి బుక్క విశ్వనాథం, వీరవెల్లి ప్రవీణ్ కుమార్, బుస్స రవి, సోమ నర్సయ్య, బండారు ప్రసాద్,మిట్టపల్లి నాగేష్,మాశెట్టి వెంకన్న , అనంతుల వెంకటేశ్వర్లు, మురారిశెట్టి శ్రీధర్, గుజ్జ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన చిలుకూరి సుధా- బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులకు,మంత్రులకు, ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ కౌన్సిలర్ల ఇంటికి చైర్ పర్సన్ చిలుకూరి సుధా-బాలకృష్ణ వెళ్లి తనకు మద్దతు తెలిపినందుకు కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ 36వ వార్డు కౌన్సిలర్ షేక్ ఆరిఫా -అబ్దుల్లా ఇంటికి వెళ్లిన చైర్ పర్సన్ దంపతులు పవిత్ర రంజాన్ మాసం ఉప వాస దీక్షల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆరిఫా అబ్దుల్లా ఆధ్వర్యంలో చైర్మన్ చిలుకూరి సుధా-బాలకృష్ణ కు శాలువలుకప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ షాదుల్లా, రజాక్, హుస్సేన్,మస్తాన్,ఇమామ్ భాషు తదితరులు పాల్గొన్నారు.

## డిఎం స్వీట్స్ బేకరీ షాప్ ప్రారంభం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం తాళ్లగడ్డ ఏరియా హాస్పిటల్ సమీపంలో డి ఎం స్వీట్స్,బేకరీ షాపును నిర్వాహకులు పిట్ట గణేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. వినియోగదారుల కోసం నాణ్యత, స్వచ్ఛత, రుచికరమైన బేకరీ ఐటమ్స్ ఉంటాయని తెలిపారు. కేకులు, ఐస్ క్రీమ్స్, అలాగే పుట్టినరోజు సందర్భంగా సెలబ్రేషన్స్ చేసుకోవడానికి అణువుగా ఈ బేకర్ షాపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ సైదులు, శిరీష, పిట్ట శ్యాంసుందర్ రెడ్డి, స్వాతి, వేదిరే అనిల్ రెడ్డి, సృజన, సందీప్ రెడ్డి, పూజిత పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణోత్సవం

## వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శుక్రవారము కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.శుక్రవారం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చి ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయినామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా



సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామ స్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి దివ్య దేవస్థానంలో సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు.

## కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో కుంచలా యగుట్ట పై అక్రమార్కులకన్ను పడింది. ఈమధ్యచర్చికి సంబంధించిన పాస్టర్మృతి చెందితే వారిఇంట్లో పూల్చడానికి ఏర్పాట్లు చేస్తుండగా స్థానికులు అడ్డుకోవ డంతో ఉంచలాయగుట్టవద్ద ఖననం చేయడానికి స్థలాన్ని కేటాయించారు.దీనిని ఆసరాగా చేసుకుని ఆ గుట్టపై కొంతమంది ఆక్రమించుకుంటున్నారు. ఇప్ప టికైనా అధికారులు మేల్కొని ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## ఎమ్మార్వో గా రవికుమార్ బాధ్యతలు స్వీకరణ



**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నూతన ఎమ్మార్వో గా రవికుమార్ శుక్రవారం బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మహిళా సంఘాల సౌలభ్యం కోసం మహిళా సంఘాల భవనాలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** మహిళా సంఘాల సౌలభ్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల భవనాలు నిర్మిస్తుందని మల్లారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ నల్ల. సుమిత రఘుమారెడ్డి అన్నారు. మల్లారెడ్డిపల్లిలో మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన చేశారు. గతం లోమహిళా సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలంటే ఇబ్బందిగా ఉండేది అని సంఘము భవనాలతో ఆ సమస్య తొలగిపోతుందన్నారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు 10లక్షల తో వివో బిల్డింగ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. మహిళల అభ్యున్నతికి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలకు తక్కువ వడ్డీతో కూడిన రుణ సదుపాయం కల్పిస్తుందని, పెట్రోల్ బంకులు, ఆర్టిసి బస్సులు మహిళల సంఘాల కు అప్ప జెప్పి వారు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. మహిళకు గృహజ్యోతి, బస్సు ఉచిత ప్రయాణం వంటి పథకాలని దిగ్విజయంగా అమలు చేస్తున్నాదని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల. రఘుమా రెడ్డి . డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎరుకల .వెంకటయ్య గౌడ్ . చింత˜పల్లి మండల అధ్యక్షులు నాగభూషణం. .మహిళా సంఘము అధ్యక్షురాలు యాదమ్మ, అధికారులు, వార్డ్ మెంబర్ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు దేశానికి ఆదర్శం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని వెంకిర్యాల మాజీ ఎంపీటీసీ గండు వసంత బస్వయ్య యాదవ్ అన్నారు.మండలంలోని వెంకిర్యాల గ్రామంలో మెట్టు బాలరాజ్ ఉమా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి మాజీ ఎంపిటిసి గండు వసంత బస్వయ్య యాదవ్ పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ధృడసంకల్పంతో పనిచేస్తున్నారని తెలిపారు.రానున్న మూడున్నరేళ్లలో మరిన్ని అద్భుతమైన పథకాలు తీసుకువస్తామని చెప్పారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు చెరుకు బాల్రాజ్ గౌడ్,పొన్న పాండు,యాకరి రమేష్, చాడ విజయ్ కుమార్, పాల్గొన్నారు.

## చెరువులోని తామర పువ్వులను బహిరంగ వేలం పాట వేయాలి



**చివ్వేంల,మేజర్ న్యూస్:** మండల పరిధిలో ని బండమీది చందుపట్ల గ్రామంలోని ఊర చెరువులో గల తామర పువ్వులను బహిరంగ వేలం పాట వేయాలని చందుపట్ల గ్రామస్తులు శుక్రవారం మండల కేంద్రం లోని ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బహిరంగ వేలంపాట వేయ డం ద్వారా మా గ్రామ పంచాయతీకి దాదాపు రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం వస్తుందని కాబట్టి మా గ్రామ ఊర చెరువులోని తామర పువ్వులను బహిరంగ వేలంపాట వేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ యాతాకుల రఘు,కలగాని వెంకన్న , శిగ శ్రీనయ్య, అనంతుల ఆంజనేయులు, బాష్పంగు సునీల్ చెరుకు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం కల్పించే అవకాశాన్ని పేదలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయపల్లి కిషన్ ఉప సర్పంచ్ బోనాసి ఎల్లమ్మ, తహసిల్దార్ హరి ప్రసాద్, ఎంపీఓ భీమ్ సింగ్, హౌసింగ్ ఏఈ మౌనిక, ఏఈఓ వెంకట్ రెడ్డి, జిపిఓ వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శి రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ, నాయకులు ఎర్ర యాదగిరి, పులిమామిడి యాదగిరి, నాయిని నర్సయ్య, సుదర్శన్,వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్ పర్సన్ పదవి స్వీకరణ మహోత్సవం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన తడక వెంకటేశ్వర్లు వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ లు శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పదవి స్వీకరణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నేతాజీ చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీతో వచ్చి పదవి స్వీకరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేర్ మెన్ తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొండమడుగు ఎల్లస్వామి ,రావుల జంగయ్య, సూరపల్లి రాధిక రమేష్, దేవరాయ కుమార్ , జును కల లావణ్య యాదగిరి, శ్రీరామ్ మంజుల లింగస్వామి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కు చెందిన రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ సామల రవీందర్ జిల్లా జనరల్ సెక్రెటరీ వాజిద్ భాయ్ జితేందర్ రెడ్డిని కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానంచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.